# విషమ సమస్య

రచన : జగ్గయ్య

'ఎప్పుడొచ్చావ్, బావయ్యా' అంటూ నవ్వు మొహంతో లోనకొచ్చి సీత మంచం మీద దొర్లిగింతలు పెడుతూ, పెద్దమనిషైనాక సీతలో ఎంత మార్పు ఒస్తుందో అని అంచనాలు వేస్తోన్న వెంకటేశ్వర్లుకు నిజంగా ఆశ్చర్యం కల్గింది. 'ఇదేవిటి, సీత మామూలుగానే ఉంది చెప్మా! అయితే, కామేశ్వరికీ, సీతకీ ఎంత తేడా! చిన్నప్పటిలాగే ఇప్పుడుకూడా ఎంత చనువుగా తిరుగుతోంది సీత!' ఈ ఆలోచనలో చప్పున సమాధానం ఈయలేకపోయాడతను.

'నిన్న సాయంత్రం ఒచ్చాను, సీతా! రా—' పడుకున్నవాడల్లా లేచి కూచ్చున్నాడు.

'అదేవిటి బావయ్యా! అంత చిక్కిపోయావేం? పొట్లా మల్లేఉండేవాడివి, గుర్తుపట్టడానికి వీల్లేకుండా పొయ్యావే! ఏం, అక్కడినీళ్ళు పరిపళ్ళేదా? అయ్యో! ఇదొక నాజూకు గాదు గందా!' చివరకు నవ్వింది సీత. నవ్వే గనక అడ్డంగాకపోతే, ఇంకా చాలా ప్రశ్నలు వేయాలనే.

'ఏంలేదు సీతా! అసలే గుంటూరు ఉష్ణ ప్రదేశమాయె! దానికితోడు హోటలుకూడు! చదువుకాకా, ఈకాకా అన్నీకలసి కుంగదీసినయ్. పైపెచ్చు, ఓ నెలరోజులు మలేరియాతో బాధపడ్డాను......సరేగాని, విశేషాలేవిటి సీతా!'

'ఇదిగో, కామేశ్వరిపెళ్ళి బావయ్యోవ్! నువ్వు విన్నావా?—గుడివాడ ఇచ్చారంట... మర్చిపొయ్యా, సుబ్బారావు మిలట్రీలో చేరాడు...మరే, వాళ్ల మీనాక్షి లేదూ అది చెప్పకుండా రెండోపెళ్ళి చేసుకుంది—' ఇంతవరకు చెప్పి సీత గబగబా వెంకటేశ్వర్లు పడుకున్న మంచంమీదకు వెళ్ళి, అతని షర్టు గుండీలు తిప్పుతూ,

'అయితే బావయ్యా! మిలిట్రీలోకి పోయినవాళ్లు తిరిగిరారంటగా' అని అమాయకంగా అడిగింది.

వెంకటేశ్వర్లు కొద్దిగా సిగ్గుపడ్డం సాగించాడు. ఔను మరి......సీత నేరుగావచ్చి పక్కలో కూచుంది...ఇంకా చిన్నపిల్లేనా? తనైనా పడుచుకుర్రాడు; ఒట్టి పిచ్చి పిల్లాడు.

'అదంతా అదృష్టం సీతా! ఆయుష్షు ఘట్టిదైతే సరి, బ్రహ్మరుద్రులైనా ఏంజేయలేరు—' ప్రక్కకొత్తిగిలుతూ, మెకర్ధమయ్యే భాషలో చెప్పాడు, సిగ్గు దాచుకుంటూ.

'సరేగాని సీతా! నిన్నొక మాటడుగుతా గాని, ఏమీ అనుకోకుండా జవాబిస్తావా?'

'అడుగు బావయ్యా! నాదగ్గర నీకనుమానా లెందుకు?'

'అహ! ఏంలేదుగాని, నీవిప్పుడు పెద్దదానివైనావుగదా, ఇంకా చిన్నతనంలోలాగే నాదగ్గర ఇలా ప్రవర్తిస్తే బాగుంటుందా?'

'ఏం పెద్దదాన్నయితే, కదలా మెదలకుండా ఓమూల కూచోవాలా ఏం? ఒకవేళ పెద్దవాళ్లమైతే, ఒంట్లో మార్పొస్తుంది గాని, మనస్సుల్లో మార్పెలా ఒస్తుంది?' ధారాళంగా అడిగేస్తోంది సీత, మంచంమీద మోచేతులానిస్తూ.

'తప్పేమీలేదు గాని—చూసేవాళ్ళకు విపరీతంగా తోస్తుంది—'

'చూసే వాళ్ళసంగతి మనకెందుకులే పోనిస్తూ. నిప్పులాంటివాళ్లను ఆడిపోసుకుంటూరు...అదీగాక, అటూ ఇటూ కదలకుండా ఇంట్లోనే పాతేసి కూర్చోమంటే, నాకు తోచదు బావయ్యా! ఈ పాడు గొడవంతా ఎందుకొచ్చిందని, సాయంకాలం మొక్కజొన్న చేనుదగ్గర కెళ్దాం బావయ్యా...ఇప్పుడన్నీ పాలకండెలే...బలే తియ్యగాఉంటాయ్...

# ఒకదినమునకు రూ 34,00,000 ఋణముగా నివ్వబడుచున్నది

**నూటికి 3 వంతుల వడ్డీనిచ్చే మొదటి విక్టొరీ ఋణము విషయములో 11 నెలలకంటె తక్కువ కాలపరిమితిలోనే 112 కోట్లరూపాయలకు మించిన ధనము ఋణముగా యివ్వబడినది. ఇది 1945వ సం॥ ఫిబ్రవరిలో తిరిగి తీసికొనబడినది.**

నూటికి 3 చొ॥న వడ్డీనిచ్చే (1959-61) రెండవ విక్టొరీ ఋణము లాభకరమైన షరతులమీద ఇండియాదేశమునకు డబ్బును అప్పుగానిచ్చు మరియొక అవకాశమును మీకు ఇచ్చుచున్నది. మీరు మీ దేశమునకు సేవ చేయుచున్నారు, ధరలను తగ్గించుటకు సహాయపడుచున్నారు. నూటికి సంవత్సరము 1కి 3 వంతుల చొప్పున యీయబడు లాభములో ఆదాయపు పన్నును త్రోసివేసి మిగిలిన మొత్తమును సంవత్సరములో రెండుసార్లు మీ పైవిలాసమునకు పంపబడును.

ఎంత మొత్తమునైనను మీరు ఈ ఋణములో వినియోగించవచ్చును. 1959వ సం॥ ఆగస్టు 15వ తేదికి ముందుగా కాకుండను, 1961వ సం॥ ఆగస్టు 15వ తేదీకంటె ఆలస్యము కాకుండను అసలు విలువ చొప్పున తిరిగి చెల్లించుటకు గవర్నమెంటువారు హామీనిచ్చిరి. ఈ మధ్య మీరు మీ మూలధనమును పుచ్చుకొన కోరునెడల ఋణము మార్కెటులో యెప్పటికప్పుడు క్రయమగును. మీరు ఆదాయపుపన్ను చెల్లింప నవసరము లేకున్నను, తక్కువరేటు చొప్పున చెల్లింపవలసియున్నను, మీరు పన్ను ముజరా పుచ్చుకొనవచ్చును.

ఈ ఋణమును కొనుటకు మీబ్యాంకర్లకు లేక బొంబాయి, కలకత్తా, మదరాసు, ఢిల్లీ, కాన్పూరులోని రిజర్వుబ్యాంకు ఆవ్ ఇండియాలో, యితర స్థలములలో ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియావారి శాఖలలో, లేక యే గవర్నమెంటు ట్రెజరీలోనైనను దరఖాస్తుపెట్టుకొనుడు.

AAA 225

# డబ్బునుకూడబెట్టి అప్పుగానీయుండి

# నూటికి 3 చొప్పున వడ్డీనిచ్చే

# 1959-61వ సం॥ల

# రెండవ విక్టొరీ

# ఋణమును కొనుడు

గవర్నమెంటు ఆఫ్ ఇండియా ఫైనాన్సు డిపార్టుమెంటువారిచే జారీచేయబడినది.

'మర్చిపోయా్య, ఇంకా నీళ్లు కాయాలి బావయ్యా, వెళ్తాను. సాయంత్రం తప్పకుండా ఒస్తావుగా?—' ఆమె లేస్తోంది.

అతను 'సరేలే' అంటూ పిరికిగా ఆమెవేళ్లు తాకాడు. అది గమనించనట్టుగా ఆమె వెళ్ళిపోయింది.

పైరుగాలికి జొన్నమొక్కలు తల లాడిస్తున్నాయి...మధ్య మధ్యలో ఒడిసెలరాళ్ళు తప్పించుకోడానికై ఎగిరిపోతూ, తిరిగివచ్చి వాలుతున్నాయ్ కాకులు...'కూ' అని అరుస్తూ, ఒడిసెల తిప్పుతున్నాడు వెంకటేశ్వర్లు...అతనికి చిన్నతనమంతా గప్పున తలుపుకొచ్చింది... అబ్బా! ఎంత బావుండే వారోజులు!

సీత గబగబావెళ్ళి ఓ పాతిక లేతకండెలు విరుచుకొచ్చి, తంపటివేసి కాల్చింది. తనుకూడా మంచెంమీదికెక్కి 'ఇవిగో తినుబావా' అంటూ ఓ చోట కుప్పపోసింది.

'మన చిన్నతనం నీకింకా గుర్తుందా, బావయ్యా! ఇలాగే మంచెమీద కూచొని కండెలు నములూ్త, కాకుల్ని తోలుతూ, నీవు కథలు చెబుతూంటే, మధ్య మధ్యలో నేనొక్కొక్క కునుకు తీస్తుండేదాన్ని... గుర్తుందీ, ఒకనాడు నేను తెచ్చిన అన్నం మనమిద్దరమూ తింటూంటే, నీవు పచ్చడంతా మింగేసి, నాకేమీ లేకుండాచేశావ్. అబ్బ! నీకు ప్రాణమెట్టా ఒప్పిందో—' ఆమె గుక్కతిరక్కుండా చెప్పింది. వెంకటేశ్వర్లు మాత్రం ఒకొ్కక్క కండే నాజూగ్గా విరిచితింటూన్నాడు.

'అదేంటి బావా! ఒక్క కండేనా కాలేదు! ...నీకూ చదువుకెళ్ళింతర్వాత నాజూకు బలిసిందిలే...అయ్యో! ఇది తినుబావా! పాలు గారుతూంది—'

వెంకటేశ్వర్లుకు సిగ్గూ, భిడియమూ ఆవరించినయ్.

'ఎందుకని బావయ్యా! నీలో చాలా మార్పు కనిపిస్తోందే! బస్తీలోఉండి వచ్చేప్పటికి, ఈ పల్లెటూరంతా అసహ్యంగాఉందిగా మాలు! ఇదివరకెంత చలాగ్గా, అరమరలేకుండా ఉండేవాడివి! ఇప్పుడదేంటో, ప్రతీదానికీ ఆడపిల్లలాగా సిగ్గుపడతావ్. ఇక్కడ కొత్తవాళ్ళేమున్నారు బావయ్యా!'

ఆమె అడుగడుక్కూ తనలో ఏదో లోపం కనిపెట్టి ప్రదర్శించడంతో అతను నిరుత్తరుడయ్యాడు. నిజమే...ఇదివరకు తనకూ, ఇప్పటి తనకూ ఎంత వ్యత్యాసం!...ఈ అసహజమైన మార్పు కంతకూ తను తెచ్చిపెట్టుకొన్న సంస్కారమూ, బస్తీ వాతావరణమే కారణం... లేకపోతే సీతదగ్గరే తనకంత భిడియమా?...

'నీదంతా ఒక ఇదిగాని సీతా! పెళ్ళెప్పుడు చేసుకుంటావ్?'—తనభావాలు కప్పిపుచ్చుకోవాలని మాటమార్చాడు.

'ఇప్పుడా సంగతెందుగ్గాని, నాకూ మీనాక్షికీ పోట్లాటొచ్చింది బావయ్యా, ఎందుకో చెప్పనా—'

సీత చివాలునలేచి వెంకటేశ్వర్లు రొమ్ముమీద తలపెట్టి పడుకొని చెప్పడం మొదలెట్టింది.

వెంకటేశ్వర్లు కలవరపడ్డాడు...చిన్నప్పుడెప్పుడూ సీత అలాగే తన రొమ్ముమీద తల పెట్టుకొని పడుకునేది...కాని ఇప్పుడుకూడా అలాగే చేస్తోంది...ఇదంతా అమాయకత్వమేనా?...బుఱ్ఱ తిరిగిపోతోంది.

'పొద్దుగూకింది. ఇహ పోదాంలే బావయ్యా' అంటూ సీత మంచెదిగింది...ఆ రాత్రంతా సీత వింతప్రవర్తన్నుగూర్చిన మీమాంసతో వెంకటేశ్వర్లుకు నిద్రపట్టనేలేదు!